విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 07 డిసెంబరు 2024 8 పేజీలు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

కలెక్టరు చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలు,త్యాగాలు భావితరాలకు తెలియజేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మనమంతా ముందుకు పయనించినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళి అన్నారు. మహిళలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందినట్లని భావించిన ఆదర్శ మూర్తి అన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను యువ తరానికి తెలియజేసి, ఆయన స్ఫూర్తితో మనమంతా ముందుకు పయనించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.భాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు అజరామరం

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ షణ్మోహన్..వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచన దగ్గర నుంచి ఏదో ఒక రూపంలో అంబేద్కర్ సేవలు నిత్యం మనకు గుర్తుకు వస్తూనే ఉంటాయన్నారు. భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అరుదైన వ్యక్తి అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. మహామేధావిగా, సంఘ సంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా ఆయన దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అణగారిన, బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా ▶మిగతా 2లో..

ఏఐ హబ్‌గా రాష్ట్రం

మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు :రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం నూజివీడు ట్రిబుల్ ఐటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన పారబోలా 9 ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇంక్యుబేషన్ సెంటర్ ను మంత్రి పార్థసారథి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే నెంబరు 1 ఇనిస్టిట్యూట్‌గా తీర్చిదిద్ది దేశానికి సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించాలనే ఉద్దేశంతోనే అమెరికా నుండి పారాబోల్-9 సాఫ్ట్వేర్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్యను అందించి గ్రామీణ ప్రాంతాలనుండి అనేక మంది పేద విద్యార్థులను సాఫ్టువేర్ నిపుణులుగా ▶మిగతా 2లో..

నేడే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

జిల్లా వ్యాప్తంగా 1788 పాఠశాలల్లో నిర్వహణకు ఏర్పాట్లు

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: జిల్లాలో నేటి నుండి జరగనున్న 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో' ఏర్పాట్లను పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోవడానికి 'మెగాపేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. విద్యా హక్కు చట్టం,జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు విద్యా ప్రమాణాల స్థాయి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయని, వాటిల్లో ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడయన్నారు. ఏలూరు జిల్లాలో 1788 ప్రాథమిక, ఉన్నత, రెసిడెన్షియల్, గిరిజన ప్రభుత్వ ▶మిగతా 2లో..

జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతి వేగవంతం

కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో వివిధ శాఖల వారి చేపట్టిన పనుల పురోగతి వేగవంతం చెయ్యాలని, సీఎస్ ఆర్ కార్యకలాపాలు సమర్థవంతంగా చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, సి ఎస్ ఆర్ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కల్కర్ పి. ప్రశాంతి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షిస్తూ డిసెంబర్ 10, 11 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో అమరావతిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు జిల్లాలో శాఖల వారి చేపట్టి అమలు చేస్తున్న పనులకు సంబంధించి పనుల ఫోటోలను అందించాలన్నారు. అందులో భాగంగా పనులకు ముందు, పనులు పూర్తి చేసిన పనుల ఫోటోలు అందజేయా లన్నారు. జిల్లాలో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. ఈనెల మూడో వారంలో దిశ సమావేశం నిర్వ హించడం జరుగుతుందని అందుకు సంబంధించి అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. సి ఎస్ ఆర్ పనుల్లో భాగంగా ఆసాగో ఇండస్ట్రీస్ గోకవరం సౌజన్యంతో రాజమహేంద్రవరం గిరిజన సంక్షేమ పీఎంఎస్ వసతి గృహం అభివృద్ధి దిశగా 8 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రాసం ఇండస్ట్రీస్ ప్రైవేట్ ▶మిగతా 2లో..

రోడ్లకు మోక్షం ఎప్పుడో ?

విశాలాంధ్ర -నల్లజర్ల :నల్లజర్ల గ్రామం నుండి జగన్నాథపురం మార్గపూడి వెళ్లే మార్గం చిందరవందరగా తయారైంది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు చెరువులను తలపిస్తోంది. ఈ మార్గం మీదుగా నిత్యం స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు ప్రయాణం చేస్తూనే ఉంటాయి.

ఈ రోడ్లమీద ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలందరూ నిత్యావసరాలకు, ఎమ్మార్వో, ఎండిఓ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు తదితర అవసరతలను బట్టి నల్లజర్ల రావలసి ఉంది. ఈ మార్గం నిత్యం ప్రయాణికులతో నిండుగా కనిపిస్తూ ఉంది. అధికారులు స్పందించి ఆ రోడ్డును అతి త్వరలో వేయాలని ప్రజానీకం అధికారులను కోరుతున్నారు.

గుబ్బలను పరామర్శించిన కోనాల

విశాలాంధ్ర-తణుకు : ఇటీవల యాక్సిడెంట్‌కు గురై కుడికాలు ఎముక విరిగి తీవ్ర గాయాలతో వైద్య చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ తణుకు పట్టణ కమిటీ సభ్యుడు గుబ్బల వెంకటేశ్వరరావును శుక్రవారం తణుకు బ్యాంకు

కాలనీలో ఆయన నివాసంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలి గాయం నుంచి త్వరగా కోలుకోవాలని ఎప్పటిలాగే పార్టీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

నేటి నుండి కైకరంలో షష్ఠి మహోత్సవాలు

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 90వ సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు ఈ నెల 7నుండి 13 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ ఆలయ చారిత్రక నేపథ్యం

పరిశీలిస్తే...... కైకరానికి చెందిన అద్దేపల్లి కొండయ్య, సోమాయమ్మ దంపతుల కుమార్తె నాగమణి శానం రామమూర్తి భార్య. ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చి నాగమణి కన్నుమూసింది. తన తల్లిదండ్రులకు కలలో కనిపించి తాను నాగ మాత గా రూపు దాల్చానని, తనకు ఒక ఆలయం నిర్మించి, పూజాదికాలు చేయమని చెప్పడంతో తండ్రి కొండయ్య ఆలయం 1935లో నిర్మించి, ఆరాధనలు చేస్తూ మార్గశిర మాసం లో శుద్ధ షష్ఠి మొదలు షష్ఠి ఉత్సవాల నిర్వహించడం ప్రారంభించారు. ఆ విధంగా మొదలైన నాగమ్మ తల్లి ఆరాధనలు షష్ఠి మహోత్సవాలుగా గ్రామానికే ఖ్యాతిని ఆర్జించి పెట్టాయి. తొలిరోజు వచ్చే భక్తులకు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలిపారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-లింగపాలెం: కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సక్రమంగా చేయటం వల్ల రైతులకు ఇబ్బందులు కలగటం లేదని లింగపాలెం మండల రైతు సంఘం అధ్యక్షులు బొల్లిన పుల్లారావు అన్నారు. మండలంలోని రంగాపురంలో ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లు వద్ద పరిస్థితులను ఈయన పరిశీలించారు. గత

ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసే మిల్లులు వద్ద రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని ఈసారి అటువంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవడం వల్ల రైతులకు సౌకర్యంగా ఉందని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సరైన పద్ధతులను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించే రైతులు అధికారులకు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని కోరారు. మిల్లుకు ధాన్యాన్ని తరలించిన రైతులతో ఆయన సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలకు దాతలు సహకారం

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని పాత పూచిరాల పాఠశాలకు దాతల సహకారంతో చుట్టూ ఇసుప కంచె నిర్మించారు. ఆ పాఠశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పశువులు రాత్రి సమయంలో అక్కడే

ఉంటడం వలన పాఠశాల అపరిశుభ్రంగా ఉండటం, విద్యార్థులకు రక్షణ కూడా లేకపోవడంతో పూర్వ విద్యార్థులు గ్రామంలోని పలువురు ఉద్యోగస్తులు, గ్రామస్తులు కలిసి కంచ నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ పోట్ల మోహన్, వైస్ చైర్మన్ బంధం వెంకట రమణ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అమర జవాన్ల త్యాగాలను స్మరించుకోవాలి

సైనిక సంక్షేమ ఫ్లాగ్ ఫండ్‌కు ప్రజలు విరివిగా విరాళాలు అందించండి

విశాలాంధ్ర-ఏలూరు: దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులను స్మరించుకునేందుకు ఏటా డిసెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా సాయుధ దళాలపతాక దినోత్సవాన్ని(ఫ్లాగ్ డే) జరుపుకుంటున్నామని కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.ఈ సందర్భంగా సైనిక దళాలలో పని చేస్తున్న సైనికులకు,యుద్ధ వితంతువులకు, మాజీ సైనికులకు మరియు మాజీ సైనిక వితంతువులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శుభాకాంక్షలు తెలియజేసారు. దేశ కోసం ప్రాణత్యాగాలకు వెరవని సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు. ప్రజలు, విద్యార్థులు,తదితరులు తమ విరాళములు " జిల్లా సైనిక సంక్షేమాధికారి, ఏలూరు" పేరున చెక్కు ద్వారా గానీ ఆన్ లైన్ ద్వారా గానీ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, ఏలూరు, ఎకౌంటు నెం.62068471992, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0012722కు పంపవలసిందిగా కలెక్టర్ కోరారు.

వైభవంగా ప్రారంభమైన షష్ఠి మహోత్సవాలు

విశాలాంధ్ర-ముదినేపల్లి : ముదినేపల్లి మండలం సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి యున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి మహోత్సవాలు స్వామివారిని పెండ్లి కుమారుడు చేయుటతో ప్రారంభమయ్యాయి. ఈ షష్ఠి ఉత్సవాలు ఈనెల 18 వరకు కొనసాగనున్నాయి. ఈ తెల్లవారుజామున ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ , ప్రముఖులు శ్రీ స్వామివారి పుట్టలో పాలు పోయడంతో ప్రారంభం కానున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్యం , వైద్యం , క్యూ లైన్ల బారికేడ్లు ఏర్పాటు చేసి శ్రీస్వామివారి

దర్శనం శీఘ్రంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయసహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి తెలిపారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా బొంగు రవికుమార్, వెనిగళ్ళ సురేష్, నీలం శివరమేష్, పరసా కృష్ణ, బురుబోయిన సోవమ్మ, కొట్టి సుబ్బలక్ష్మి, దగాని నాగలక్ష్మి, బెజవాడ నాగ వెంకటరాధాకృష్ణ, పరసా రమేష్ లను దేవాదాయ శాఖ నియమించినట్లు రుద్రరాజు గంగాశ్రీదేవి తెలిపారు.

వేగవంతం (1వ పేజీ తరువాయి)

లిమిటెడ్ బలభద్రపురం వారి సౌజన్యంతో రు. 22 లక్షల రూపాయలతో చేపట్టనున్న గిరిజన సంక్షేమ పి ఎం ఎస్ బాలుర వసతి గృహం పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

సర్వారాయ సుగర్స్ బాటిలింగ్ యూనిట్ సౌజన్యంతో రు. 2 లక్షల రూపాయలతో చేపట్టి పూర్తిచేసిన కడియం బీసీ బాలుర వసతి గృహ భవనం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. వివిధ సంస్థల సౌజన్యంతో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్.అప్పలకొండ, డిఆర్డిఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, గిరిజన బీసీ సంక్షేమ శాఖ అధికారి , కే ఎన్ జ్యోతి, జిల్లా పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశం (1వ పేజీ తరువాయి)

పాఠశాలలు ఉన్నాయని, వాటన్నింటిలోనూ శనివారం ఉదయం గం.9లకు ప్రారంభమవుతాయన్నారు. ముందుగా విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులను, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులను, తదితరులను సమావేశానికి స్వాగతం పలుకుతారన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించడం,విద్యా ప్రగతికి తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయులతో చర్చిండం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చిస్తారన్నారు. అనంతరం అందరూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో సహపంక్తి భోజనం చేస్తారన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహణలో ఎటువంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, ప్రభుత్వులు పాల్గొన్నారు.

అజరామరం (1వ పేజీ తరువాయి)

కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పి. త్రినాథ్, ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి. శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఎం. లిల్లీ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, వివిధ దళిత ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐ హబ్ (1వ పేజీ తరువాయి)

తీర్చిదిద్దవచ్చన్నారు. నూజివీడును సాఫ్టవేర్ హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది అని మంత్రి పార్థ సారథి అన్నారు. హైదరాబాదు, బెంగుళూరు, చెన్నయ్ తదితర నగరాలకు నైపుణ్యం కలిగిన సాఫ్టవేర్ విద్యార్థులను ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా అందించాలని,ఈ ఇనిస్టిట్యూట్ను పెద్ద పెద్ద నగరాలకు అనుసంధాన సంస్థగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఈ ఇనిస్టిట్యూట్‌లో కొన్ని సమస్యలను పరిష్కరించామని, మెస్,క్యాంటీన్, శానిటేషన్, సమస్యలను నిర్మూలించామని త్వరలో ఒక క్రికెట్ స్టేడియం నిర్మిస్తానని,డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని సోలార్ విద్యుత్ తో వేడినీరు, మంచినీరు అందించి విద్యార్థుల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్,పారబోల-9 సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాతృ సంస్థలోకి పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం: అనివార్య కారణాల వల్ల ఏఐటీయూసీ నుంచి సిఐటీయులో చేరిన జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి, బుట్టాయిగూడెం ఆసుపత్రి,పారిశుద్ధ్య కార్మికులు తిరిగి తమ మాతృసంస్థ అయిన

ఏఐటీయూసీ లోనే కొనసాగాలని నిర్ణయించుకొని శుక్రవారం ఏఐటీయూసీ లో చేరారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తాము అనేక సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్నామని,కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. అనివార్య కారణాల వలన పొరపాటు జరిగిందని,ఆ పొరపాటు సరిచేసుకొని తిరిగి తమ మాతృ సంస్థ అయిన ఏఐటీయూసీ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ నాయకులు జంపన వెంకటరమణరాజు, కూన పాముల విఘ్నేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించే సంఘం,భారత దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కుంచె వసంతరావు, బొక్క శ్రీనివాస్, చిలంతరాజుల శ్రీను,బూరుగు సంజీవ్, దయామణి, గంగుల మేరి, రమాదేవి, శకుంతల, ఎం. వెంకటేశ్వరరావు, జె.కృష్ణ, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్ సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ.అద్నాన్ నయీం అస్మి అన్నారు. హోం గార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 62 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోందన్నారు. హోంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగమని, పోలీసులతో సమానంగా సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ భీమారావు,ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, తాడేపల్లి గూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు పలు సాకల ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మా మధ్య శాఖా పరమైన విభేదాలు లేవు

వీఆర్వో, వీఆర్ఏల స్పష్టీకరణ

విశాలాంధ్ర-ముదినేపల్లి : మా మధ్య శాఖాపరమైన విభేదాలు లేవని వీఆర్వో , వీఆర్ఏల సంఘం స్పష్టీకరించింది. ఇటీవల వీఆర్వో , వీఆర్ఏల మధ్య విభేదాలు రచ్చకెక్కిన సంగతి విదితమే. దీనిపై స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దారు జేఎస్ సుభాని అధ్యక్షతన

విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ తాము వీఆర్ఏలపై శాఖాపరమైన ఒత్తిళ్లకు గురి చేయలేద న్నారు. తమ విధులను సక్రమంగానే నిర్వహిస్తున్నామన్నారు. వీఆర్ఏలు మాట్లాడుతూ మాపై ఎలాంటి ఒత్తిళ్ళు ఉన్న తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తామని తెల్పి చెప్పారు. రచ్చకెక్కిన వివాదం పరిష్కరించేందుకు తహసిల్దార్ పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ రాజశేఖర్ , వీఆర్వోలు , వీఆర్ఏలు పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప దార్శనికుడు

అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత అంబేద్కర్

– ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక

ప్రకటనలో కొనియాడారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎస్.సి. కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు,ఏలూరు నగర ఎస్.సి. సెల్ అధ్యక్షుడు పెద్దడా వెంకటరమణ, టిడిపి ఐదో డివిజన్ ఇన్ ఛార్జ్ దొడ్డిగర్ల సుభా మల్లిక్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను అనుసరిద్దాం

అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి 180 గజాలు మంజూరు : ఎమ్మెల్యే బడేటి చంటి

విశాలాంధ్ర-ఏలూరు: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. శుక్రవారం నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సంద ర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, అంబేద్కర్ యువ జన సంఘం గౌరవాధ్య

క్షులు జాలా బాలాజీ పర్యవేక్షణలో స్థానిక నవాబ్ పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి చంటి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ఉన్నతమైనవి అన్నారు. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలం 180 గజాలను అంబేద్కర్ అభిమానులు, నాయకుల హర్షద్వానాల మధ్య అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంజూరు చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, జాలా సుమతీ బాలాజీ,స్థానిక కార్పొరేటర్ బొద్దాని అఖిలప్రియ, టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, రుప్పా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హరిప్రసాద్‌కు అవార్డు ప్రదానం

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖాధి పతిగా పనిచేస్తున్న డాక్టర్ మంగళగిరి హరిప్రసాద్ జాతీయ విద్యా దినోత్సవం - 2024 ఉత్తమ పరిశోధకుని అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ కోయంబత్తూర్ తమిళనాడు రాష్ట్రం వారు ఈ అవార్డును

ప్రదానం చేశారన్నారు. తాను రాసిన పరిశోధన పత్రాలు, పుస్తకాలను పరిగణలోనికి తీసుకొని ఈ అవార్డును ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వై. శ్రీలత, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు : దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గొప్ప దార్శనికుడని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం తణుకు ఎన్టీఆర్ పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి మతతత్వ పాలనతో రాజ్యాంగానికి తీవ్ర ముప్పు ఏర్పడిందన్నారు. సమాజాన్ని ముక్కలుగా చీల్చి, సామాజిక అసమానతలకు పునాదులు వేసే మనుస్మృతి అమలుకు బిజెపి పూనుకుంటుందన్నారు. రాజ్యాంగ ప్రజాస్వామ్య, లౌకిక వ్యవస్థ పరిరక్షణకు ప్రతీఒక్కరూ కృషి చేయడం ద్వారా అంబేద్కర్ ఆశయ సాధనకు పూనుకోవాలన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ నాయకులు బొద్దాని మురళీకృష్ణ, నూనె రాధాకృష్ణ, నుడగల అప్పారావు, కొమరాపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో : రాజ్యాంగ ఫలాలు అట్టడుగుకు చేరిన రోజునే అంబేద్కర్ కల నెరవేరుతుందని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని భీమవరం ఏరియా సిపిఐ కార్యదర్శి చెల్లబోయిన రంగా రావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని

సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ రాజ్యాంగానికి వేర్పాటువాద శక్తులతో ప్రమాదం ఏర్పడిం దని దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఎ.వీరయ్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ సీపీఐ ఆధ్వర్యంలో : సంఘసంస్కర్త అంబేద్కర్ అని అంటరానితనం నిర్మూల నకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆయన

తుదిశ్వాస శ్వాస వరకు పోరాడారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో భీమవరం రూరల్ సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన ఘనత అంబేద్కర్‌దని కొనియాడారు. కార్యక్రంలో సీపీఐ జిల్లా సమితి నాయకులు మల్లుల శ్రీనివాస్, కెవిఎన్ బ్రహ్మాంన్, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కస్టమర్స్ భీమవరం కార్యదర్శి కె.గోపాలకృష్ణ, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఐఎఎల్ అధ్వర్యంలో : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులను ఆయన ప్రసాదించారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్ అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఐఎఎల్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి

నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లబోయిన రంగారావు, న్యాయవాదులు అడపాల ప్రసన్నకుమార్, పాకా రమేష్, పులిదిండి అంబేద్కర్, జుత్తుగ వెంకటేష్, గుంటి ప్రభువు, సంది మాణిక్యాల రావు, వేణు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రాజ్ ట్రస్టు ప్రాంగణంలో : అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ అన్నారు. రాజ్ ట్రస్టు ప్రాంగణంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజ్యాంగానికి మతోన్మాద శక్తులతో ప్రమాదం ఏర్పడిందని దీన్ని ఎదుర్కోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజ్ ట్రస్ట్ అద్యక్షుడు గంటా రాజ్ కుమార్, అంబటి ఆనంద్ కుమార్, సాదె

మహేష్, డి.దినేష్, పట్టెం శుభాకర్, గొల్ల రాజ కుమార్ తదితరులు పాల్గొ న్నారు. ఆర్.ఆర్.డి. ఎస్.ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంబెద్కర్ కాంస్య విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడుటౌన్‌లో : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు శుక్రవారం తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వేలాది సంవత్సరాలుగా

కొనసాగుతున్న కుల వివక్షతను రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిదిండిలో : మండలంలోని వెంకటాపురం కాలనీ లో అంబేద్కర్ విగ్రహానికి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరేళ్ల ఏడుకొండలు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ రాజు, దాసరి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని వ్రాయడానికి రెండు

సంవత్సరాల 11 నెలల 18 రోజులు కాలం పట్టిందన్నారు. రాజ్యాంగాన్ని రాయడానికి సము దాయ కమిటీ ఏర్పరచినప్పటికీ వారిలో కొంతమంది అనారోగ్యంతో చనిపోయి మరి కొంతమంది ఉపయోగ పడక పోవడంతో రాజ్యాంగం రాయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఒక బాధ్యతగా అనిపించి భారత రాజ్యాంగం రాశారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నరావు , జాన్ రాజు, నున్న సుధాకర్, గొల్ల ప్రేమ్ కుమార్, దాసు, సుబ్బారావు, ఈద దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెంలో: అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని తహసిల్దార్ నజీమ్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని లింగపాలెం

మండల కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తహసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉప తహసిల్దార్ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రామారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

కుక్కునూరులో : మండలంలోని సీతారామనగరంలో దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల దళిత సంఘం నాయకుల మడిపల్లి వెంకటరమణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయిన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు రొట్టెలు ,పండ్లు పంపిణీ చేశారు.ఈ

కార్యక్రమంలో కె. వీరబాబు, కాకాని చంద్ర శేఖర్ , నారకట్ల ఏడుకొండలు, కేసుపాక ముత్తయ్య, కొమ్ము ప్రమీల పాల్గొన్నారు.

వేలాదిగా నిర్వాసితులు తరలిరావాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్

విశాలాంధ్ర - వేలేరుపాడు : డిసెంబర్ 10న నిర్వహించే నిర్వాసితుల మహా సదస్సుకు వేలాదిగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ పిలుపునిచ్చారు.

స్థానిక సిపిఐ కార్యాలయంలో మహా సదస్సు నిర్వహణపై మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో మహా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నిర్వాసిత సమస్యలు పరిష్కరించమని 2004 సంవత్సరం నుండి వేడుకుంటున్నా నేటికీ సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వాలు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసిత సమస్యలపై అనేక ఏళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ఎకరాకు పది లక్షలు ఇవ్వాలని ఆనాడు సిపిఐ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. డిసెంబర్ 10న జరిగే మహాసదస్సులో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్ణయాలు జరుగుతాయన్నారు. ఆ మహా సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, అల్లూరి జిల్లా కార్యదర్శి మోటికి సత్యనారాయణ తదితర సిపిఐ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఆ సదస్సులో అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మడివి కామయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగకరం

విశాలాంధ్ర టి. నరసాపురం : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతా యని తెదేపా నాయకులు బండి శ్రీనివాస రావు తెలిపారు. తెడ్లెం గ్రామంలో ఏలూరు శంకర నేత్ర వైద్యశాల సిబ్బంది ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బండి శ్రీనివాస రావు మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరంలో 120 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, 52మందికి కళ్లజోళ్లు అందజేసినట్లు ఆయన తెలిపారు.మరో 18మందికి కంటి ఆపరేషన్లు అవసరమవు తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాజీ,తెలుగు దేశం పార్టీ నాయకులు శౌరీ,భాను తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-నూజివీడు: పేద ప్రజల ఆరోగ్య భద్రత తమ ప్రభుత్వానిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు.

శుక్రవారం నూజివీడు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మంత్రి కొలుసు పార్థసారథి అంద జేశారు. 15 మంది బాధితులకు సుమారు రూ.7,38,901 లక్షల విలువచేసే చెక్కులను బాధితులకు అందజేసిన మంత్రి కొలుసు పార్థసారథి మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని అన్నారు.

అంటరానితనంపై పోరాడిన యోధుడు అంబేద్కర్

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: అంటరానితనం వివక్షతలపై పోరాడిన యోధుడు అంబేద్కర్ అని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్‌లో జరిగింది. అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారతదేశంలోని అంటరానితనం అస్పృశ్యత వివక్షతలపై పోరాడి సమాజంలోని మనుషుల మధ్య అంతరాలను తగ్గించడానికి రాజ్యాంగం ద్వారా కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియా డారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని ముందుకు నడిపించడానికి విభిన్న కులాల, మతాల అభివృద్ధికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు రూపొందించిన రాజ్యాంగాన్ని 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి, సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు కె. కృష్ణమాచార్యులు, ఏరియా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,మావూరి విజయ,బళ్ల కనకదుర్గారావు తెర్లాపు శ్రీను,నాగం అచ్యుత్, ఉప్పులూరి లక్ష్మీ, భవాని,గొర్లి స్వాతి షబ్బీర్ ఖాన్,శాయన అభిలాష్ కుమార్,ఆలూరి రమేష్,తురక ఐక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిదిండిలో : అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు.

శుక్రవారం మండలంలోని మట్టగుంట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంద్రాజు దుర్గారావు, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, మండపాటి పెంటయ్య, కొల్లాటి మార్రాజు, తిరుమలశెట్టి మణి బాబు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: మండల కేంద్రమైన కొయ్యలగూడెం ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహా నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , అంబేద్కర్ ఆశయ సాధనలో, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, బొబ్బర సుబ్బారావు, వెలగల రామారావు, మట్ట రామకృష్ణ, ముప్పిడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : సీపీఐ కామవరపుకోట మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర కాలనీలో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. టీవీఎస్ రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు వర్ధంతి సభలో పాల్గొన్న పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూల జల్లులు కురిపించారు

స్థానిక కాలనీవాసి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యవర్గ సభ్యురాలు బండి సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో టీవీఎస్ రాజు మాట్లాడుతూ దేశంలో శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా దళితులకు అవకాశం కల్పించి రాజ్యాంగంలో హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారానే నేటి పాలకులు ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతారని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలమాల శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి సుబ్బారావు సేలం వెంకటేశ్వరరావు తో పాటు వీరభద్ర కాలనీవాసులంతా పాల్గొన్నారు.

పాలకొల్లులో : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు అన్నారు.

శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి, అంబేద్కర్ నమస్కరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉండిలో: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి ఆదర్శం అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి మాదాసి గోపి అన్నారు. మండల పరిధిలోని పాం దువ్వ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి

పూలమాలలు వేసి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాదు, చిన్నబాబు, బాలాజీ, స్వతంత్రరావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, పల్లయ్య, దేవదాసు, బుజ్జి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భీమవరంటౌన్‌లో: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దళిత నాయకులు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గంటా సుందర కుమార్, చిగురుపాటి సందీప్, చిగురుపాటి రాజు, పిల్లి మునలయ్య, జంగం మాణిక్యాలరావు, కొవ్వాడ రాజు, చక్రి, తోట భోగయ్య, కోడే యుగంధర్, కొప్పర్తి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, మునగాల నరసింహమూర్తి, గ్యాస్ రంగా తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో : అంబేద్కర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం

పాలకోడేరు మండలంలో వాడ వాడలా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పలువురు దళిత నాయకులు, రాజకీయ నాయకులు, అధికారులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలకు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి చెప్పాలని, ఆయనలా చదివించాలని పలువురు వక్తలు ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో దుండి సంజీవ్, చిల్లా రాజు, గోడి రవి, రంజాల వెంకట్, ఏలూరు విజయ్, చిగురుపాటి అభిషేక్, బొడ్డే ధర్మారావు, సాదే కిరణ్, చిల్లా రత్నం రాజు, గుండుగొల్లు నిరీక్షణ, చింతల సత్యానందం, యాదంగి ప్రభాకర్ రావు, కుచ్చనపల్లి సతీష్,వెంకన్న, నాగన్న, మేడే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా మాల మహానాడు కార్యదర్శి కరటూరి చంటి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలో అచ్యుతాపురం గ్రామంలో జాతీయ ప్రధాని రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశానికే మార్గదర్శకం అని కొనియాడారు. రాజ్యాంగం ఫలాల ప్రకారమే ప్రతి ఒక్కరికి సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నే ప్రదీప్ కుమార్, యు. అంజిబాబు, అఖిల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో : గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించి

మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం కళాశాల ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ జి. వెంకట్రావు, డాక్టర్ జి. వెంకటరమణ, శ్రీ దీప, భాస్కరరావు, షేక్ పర్వీన్,వెంకన్నబాబు, పివి రమేష్ కుమార్, పిడి స్వాతి అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధికి నిధుల మంజూరు పై హర్షం

విశాలాంధ్ర - అనపర్తి : గుంతల రోడ్డుతో ఎంతో కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గొల్లల మామిడాడ ప్రజలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రోడ్ అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు మంజూరు చేయించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లిని పెదపూడి మండలం గొల్లల మామిడాకు చెందిన ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు కలిసి జి.మామిడాడ మెయిన్ రోడ్డుకు రూ.90 లక్షల నిధులు మంజూరుకు కృషి చేసిన సందర్భంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

సమృద్ధిగా సాగు నీరందించాలి

ఎమ్మెల్యేకు రైతుల వినతి

విశాలాంధ్ర - రంగంపేట : వచ్చే రబీకి సంపర ఆయకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించాలని, పంత రోడ్లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కోరుతూ రైతులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లికి రైతులు వినతి పత్రం అందించగా వెంటనే స్పందించి సంపర ఆయుకట్టుకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులను ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పుంత రోడ్ల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ డి ఏ నేతలు ఉన్నారు.

సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్

విశాలాంధ్ర - అనపర్తి : దేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి (మురళి), సర్పంచ్ వారా కుమారి , వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ కొండేటి భీమేష్, సత్తి గంగిరెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు

అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఘననివాళులు

విశాలాంధ్ర - రంగంపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. శుక్రవారం అనపర్తి కెనాల్ రోడ్, రామవరం లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) సర్పంచ్లు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, సత్తి దేవదాన రెడ్డి, తాడి గంగిరెడ్డి, ఒగిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల వికాసానికి

పాటుపడిన మహానేత అంబేద్కర్

విశాలాంధ్ర - కొవ్వూరు : భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బలహీనవర్గాల వికాసానికి పాటు పడిన మహానేత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజా స్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వూరులో టీడీపీ కార్యాలయంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం స్థాపించడం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సూరపనేని చిన్ని, టిడిపి యువ నాయకులు సూర్యదేవర రంజిత్, పెనుమాక జయరాజు, సూరపనేని సురేష్, కాగితాల రఘు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు వైభవంగా జరగాలి

విశాలాంధ్ర - గోపాలపురం : వేళ్ళచింతలగూడెం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఏటా జరుగుతున్న గ్రామస్థాయిసంక్రాంతి సంబరాలు ఈ ఏడాది అంగ రంగ వైభవంగా జరగాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గ్రామంలో కొలువైయున్న గోదాదేవి రంగనాథుల కళ్యాణాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్ వంటి పోటీలు నిర్వహిస్తూ ఉం టారు. శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, రాత్రి సమయాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. క్రికెట్ క్రీడా మైదానం విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వెంకటరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలను, పోటీలను జిల్లా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని, అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొర్లపాటి రాము, పిన్నమనేని చిన్నబాబు, ఇల్లూరి రాంబాబు, పరిమి జగదీష్ దుగ్గిరాల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, జ్యేష్ఠ శ్రీనివాస్ రావు, మద్దిపాటి రమేష్, వాసు తదితరులు ఉన్నారు.

శార్వాణి స్కూల్‌కి

నేషనల్ వైడ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర - గోపాలపురం : బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శర్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గోపాలపురం 2024-25 నేషనల్ వైడ్ "స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డును గెలుచుకుంది. ఈఅవార్డును హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో, సర్వేపల్లి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకలో, స్కూల్ డైరెక్టర్ రాపాక ఫణి కిషోర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఫణి కిషోర్ మాట్లాడుతూ విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ, విద్యార్థులకు సర్వాంగ అభివృద్ధి కల్పించడంలో శర్వాణి స్కూల్ చక్కటి పాత్ర పోషిస్తోందన్నారు. ఈ అవార్డు టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైం దన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడమే మా లక్ష్యం," అని అన్నారు. ఈ అవార్డు దేశవ్యాప్తంగా విద్యా సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందనీ, విద్యా ప్రాముఖ్యతను మరింతగా చాటిచెప్పుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కోటసత్తెమ్మను దర్శించుకున్న

ఐజీ అశోక్ కుమార్

విశాలాంధ్ర - నిడదవోలు : మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసిన్న కోటసత్తెమ్మ అమ్మవారిని ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ దర్శించుకున్నారు. అశోక్‌కుమార్‌కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి హరిసూర్య ప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రవిశంకర్, ఆలయ ప్రధా న అర్చకులు అప్పారావు శర్మ స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఆయన వెంట ఎస్పీ నరసింహ కిషోర్, అడిషనల్ ఎస్పీ ఎన్ వి మురళీ కృష్ణ కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, నిడదవోలు సీఐ తిలక్, ఎస్సైలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - నిడదవోలు : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నిడదవోలు పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్పర్సన్ భూపతి ఆదినారాయణ శుక్రవారం పరిశీలించారు. స్థానిక 26 వార్డు లో సుమారు రూ 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణం పాటించి, ప్రజల అవసరాలు తీర్చే విధంగా అభివృద్ధి పనులు ఉండాలని అధికారులకు సూచించారు . ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు తోలేటి జాన్సీ, కారింకి నాగేశ్వరావు, స్థానిక నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, గంగుల గోపి యాదవ్, ముంగండి కృపానందం, తోలేటి కోటి, ఆలమూరి రాజా పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యే షష్టికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని ముగ్గుళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణంతో ప్రారంభం అయ్యి 7వ తేదీన తెల్లవారు జాము నుండి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అలం కరణతో షష్టి నాడు భక్తులకు దర్శనం ఇస్తారు. అదే రోజు రాత్రి 8 గంటలకు బాణాసంచి కాల్పు, కోలాటం. 8వ తేదీన ఉదయం రుద్రాభిషేకం, రాత్రి 8 గంటలకు కుమార్ ఆర్కెస్ట్రా, 9వ తేదీన బుర్ర కథ, 10వ తేది స్వామి వారికి త్రిశూల స్నానం, పుష్పయాగం, రాత్రి 8 గంటలకు భరతనాట్యం, కేరళా వద్యాలతో ప్రత్యేక కార్యక్రమంతో షష్టి ఉత్సవాలు ముగియనున్నాయని, భక్తులందరూ స్వామిని దర్శనం చేసుకొని అనుగ్రహం పొందాలని అన్నారు.

నేటి యువతకు అంబేద్కర్ స్ఫూర్తి

విశాలాంధ్ర - దేవరపల్లి: నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ పిజి కళాశాల వ్యవస్థాపకులు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు. దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ పిజి కళాశాలలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల వ్యవస్థాపకులు జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ బీడీఎస్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల వ్యవస్థాపకులు జనసేన పార్టీ గోపాలపురంనియోజకవర్గ ఇంచార్జ్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ చాలా నిరుపేద కుటుంబాలు జన్మించినప్పటికీ పట్టుదల కష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొని విద్యలో ఎన్నో డిగ్రీలు పూర్తి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషి మరువలేనని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో డి ఆనంద్ ప్రసాద్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విక్రమ్ డిగ్రీ ప్రిన్సిపాల్ బీడీఎస్ కుమార్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర - ఆలమూరు : ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కొత్తపేట డివిజన్ పరిధిలో పోలింగ్ సరళి ప్రశాంతంగా జరుగుతుందని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి శ్రీకర్ అన్నారు. గురువారం ఉదయం నుంచి నాలుగు గంటల వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోని ఓటింగ్ సరళిని ఆయన నిశితంగా పరిశీలించారు. మండల పరిధిలో మొత్తం 55 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 51 ఓట్లు పోలై సుమారు 92 శాతం నమోదయిందని, ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని చివరగా పరిశీలించిన తాహసిల్దార్ కెజె ప్రకాష్ బాబు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఇంచార్జ్ ఎస్సై ఎస్ రాము ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తాహసిల్దార్ కెజె ప్రకాష్ బాబు, డిప్యూటీ తాహసిల్దార్ సుబ్బరాజు, ఆర్ఐ రమాయమ్మ, సిసివెంకటేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర - ఆలమూరు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పలువురు వ్యక్తులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఆలమూరులో శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్లో న్యాయవాదులు ఆధ్వర్యంలోను, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ సరోజినీ కుమారి ఆధ్వర్యంలోను, సమతా కార్యాలయంలో సహవసరావు, చైర్పర్సన్ పద్మ, కోఆర్డినేటర్ శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విత్తనాల వీర వెంకట సత్యనారాయణమూర్తి, నరసింహమూర్తి,కప్పల సునీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ విశ్వ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ పద్మ, సమతా చైర్మన్ యేసు రాజు, చంద్రరావు,రాము, సురేష్, రవి, నాగమణి, వరలక్ష్మి, రత్నం, సునీత, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గత విద్యా సంవత్సరంలో మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల మార్కులు సాధించిన విద్యార్థులకు వరుసగా 1500, 1000, 500 ప్రకటించామని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి తెలిపారు. ఆ మాటకు కట్టుబడి మండలంలోని మొత్తం అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు శనివారం మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించిన విద్యార్థిని, విద్యార్థులను మరింత ప్రోత్సాహించేందుకు ఈ బహుమతులు అందజేస్తున్నట్లు ఎంపిపి బుజ్జి తెలిపారు. ఈ బహుమతులను ఆయా పాఠశాలలకు అందజేశామని, ఆ పాఠశా లల హెడ్ మాస్టర్, విద్యా కమిటీ చైర్మన్ బహుమతులు అందజేస్తారని ఆయన అన్నారు.

10 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో ఈనెల 10వ తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహశీల్దార్ చిన్నారావు శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 10న అమీనాబాద్, 11న గోరస, 12న ఇసుకపల్లి, 13న కొమరగిరి, 17న కొండె వరం, 18న అమరవిల్లి, 19న కొత్తపల్లి, 20న కుతుకుడు మిల్లి, 21న మూలపేట, 23న నాగులపల్లి, 24, 27న పొన్నాడ, 28న రమణక్కపేట, శ్రీరాంపురం, 31న ఉప్పాడ, జనవరి 2న సుబ్బంపేట, 3న వాకతిప్ప, 4న ఎండపల్లి గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఏపీఎస్ ఆర్టీసీ పార్శిల్ రవాణా కార్యాలయంపై

వినియోగదారుల ఆగ్రహం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక ఏలేశ్వరం ఆర్టీసీ బస్ స్టేషన్లో గల ఏపియస్ ఆర్టీసీ పార్శిల్ రవాణా కార్యాలయంపై పలువురు వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేశ్వరం ఆర్టీసీ పార్శిల్ రవాణాను నమ్ముకుని కొన్ని వందల మంది వినియోగదారులు అనేక రకములుగా పార్శిల్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. అయితే ఏమైందో ఏమో తెలియదు గానీ శుక్రవారం ఉదయం నుండి ఏపీఎస్ఆర్టీసీ పార్శిల్ రవాణా కార్యాలయం మూతబడింది. దీనికి సంబంధించిన అధికారులు ఎవరు స్పందించక పోవడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల సేవా కేంద్రంకి ఫిర్యాదు చేయగా వారు కూడా తూతూ మంత్రంగా సమాధానం ఇవ్వడంతో వారు మండిపడుతున్నారు. ముందస్తు చర్యగా ముందస్తు సమాచారం తెలియపరిస్తే మరొక పద్ధతిలో అయిన వేరే పార్శిల్ కేంద్రాన్ని సంప్రదించి తమ తమ సేవలను వినియోగించుకుంటామని అన్నారు. కనీసం ఇక్కడ సమాధానం చెప్పే నాధుడే కరవయ్యాడని వారు మండిపడుతున్నారు. అయితే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఉండగా పార్శిల్లో ఉన్న వస్తువు పై ఆధారపడి ఉండేటప్పుడు ఇదే విధంగా కొనసాగితే తర్వాత జరిగే నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా వినియోగదారులు ఇచ్చే పార్శిల్లు అసలు ఏలేశ్వరం ఆర్టీసీ పార్శిల్ కౌంటర్కు చేరాయా లేదా అనే అనుమానాలు కూడా పలువురులో వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ఇకపై పార్శిల్ కౌంటర్ నిర్వహించే సమయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని డిపో మేనేజర్ అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

పేకాట శిబిరం పై దాడి

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం పోలీసుస్టేషన్ పరిధిలోని ఎస్ యానాం గ్రామంలో పేకాట ఆడుతున్న సమాచారం పై ఉప్పలగుప్తం ఎస్ఐ సిహెచ్ రాజేష్ శ్రీ వారి సిబ్బందితో కలసి దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 32,690 రూపాయల నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

పోరాటయోధుడు అంబేద్కర్

విశాలాంధ్ర - రావులపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన బోధించు, సమీకరించు, పోరాడు అనే మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలను గుర్తుంచుకోవాలి



విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా వెంకట్రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మాస్టర్ పి నాగబాబు, మల్లాం సర్పంచ్ దాట్ల సూరిబాబు, విరవాడ సర్పంచ్ బోయి నాగేశ్వరరావు, చిన్న జగ్గంపేట మాజీ సర్పంచ్ గుల్ల కృష్ణ, బీసీ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుబ్బల రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, స్త్రీ విమోచకుడైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు కూడా ఆయనను గుర్తు చేసుకోవాలని, ఆయన ఆలోచన విధానముతో మనం ముందుకు సాగాలన్నారు. రాజ్యాం గాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కూడా తమ సమయాన్ని జాతి కోసం వినియోగిం చాలని, నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాల్దారి లచ్చబాబు, ముంజువరపు కృపానందం, పులుగు బాబూరావు, యాగంటి వినోద్, బర్రె రాజు, బుచ్చిరాజు, మూరా కన్నారావు, దడాల అప్పన్న నక్క వినోద్, కాకర యేసు, ధోనం అజయ్, దుర్గాడ సత్తిబాబు, గుళ్ళ రాజేష్, దుర్గాడ సింహాచలం, దడాల సత్తిబాబు, చంటిబాబు, గుబ్బల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రచయితల

మహాసభలకు గౌరీ నాయుడు

విశాలాంధ్ర - పిఠాపురం : విజయవాడ పట్టణంలో డిసెంబర్ 28, 29 తేదీలలో నిర్వహించబోయే ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు పిఠాపురం పట్టణానికి చెందిన యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి ఆహ్వానం అందింది. ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణ చంద్, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు తనను ఆహ్వానించినట్లు గౌరీ నాయుడు తెలిపారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, పరిశోధన, కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషికి గుర్తింపుగా అరుదైన గౌరవం లభించింది. ఈ సందర్భంగా సాహితీ మిత్రులు, స్నేహితులు, కళాకారులు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు తదితరులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాహితీ ఉద్దండ పండితులు, ప్రఖ్యాత కవులు, సుప్రసిద్ధ రచయితులు ఈ మహాసభలలో పాల్గొంటున్నారని గౌరీ నాయుడు తెలిపారు. ఈ వేదికపై ప్రసంగించే అవకాశం కల్పించిన కార్యనిర్వా హక వర్గ సభ్యులకు గౌరీ నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేనరిక వివాహాలు, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్ మల్లిబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్ మల్లిబాబు అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రి యెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావే శం జరిగింది. ఈ సమావేశానికి వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమంమ శాఖల అధికారులు, స్వ చ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రధానంగా గర్భస్థ పిండం ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్ష లను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. డీఐవో డా కేవీ సుబ్బ రాజు మాట్లాడుతూ మొదటిసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు మూడు సంవత్సరాల జైలుశిక్ష రూ.10 వేలు జరిమానా రెండవ సారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పు కు 5సం వత్సరాల వరకు జైలు శిక్ష రూ. 50 వేలు జరిమానా వేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఓన్ టౌన్ ఎస్.ఐ.సీహెచ్.కుమార్, జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా నురున్నిస్సా బేగం, పిఠాపురం సీహెచ్సీ పీడియాట్రిషన్ డా ఎం కీర్తి ప్రియ, ఎన్జీవోలు కే సింహాద్రి, డి నాని, హెల్త్ఎడ్యుకేటర్ పి సత్యవతి, శ్రీ హెల్త్ అసిస్టెంట్ కె గోవింద్, ఎల్ శృతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త, మానవతామూర్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరిం చుకుని జెఎన్‌టియుకె అధికారులు ఆయనకు ఘన నివాళు లర్పించారు. జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ లైజ నింగ్ ఆఫీసర్ ఎం కుమారస్వామి అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లా డుతూ అసమానతుల భారతీయ సమాజాన్ని సంస్క రించి ప్రపంచంలో సగర్వంగా నిలబడేలా చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతామూర్తి మరియు రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ కెవి రమణ, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలమూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మం డలంలోని చింతలూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహా నికి ప్రముఖ న్యాయవాది, టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశం కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు వురు సునీల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రావులపాలెం : డా బిఆర్ అంబేద్కర్ వర్దంతి సందర్భంలో రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అబి. వృద్ధి అధికారి ఎ మహేశ్వరరావు అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను స్మరించుకుంటూ, ఆయన చేసిన మహత్తర కృషిని గుర్తు చేసుకు న్నారు. ఈ సందర్భంగా, ఆయా దళితుల హక్కుల కోసం పోరాడిన అంబేద్కర్ సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. అంబేద్కర్ భావ జాలం సమాజం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని ఆ సభలో పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల మధ్య అంబేద్కర్ జీవితం, సిద్ధాంతాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు మం డల అభివృద్ధి అధికారి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ సేవల్ని గుర్తు చేసుకోని సమాజం ప్రగతి కోసం ప్రజలంతా కలిసి పని చేయాలని సందేశం ఇచ్చారు.

గోపాలపురం : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అం బే ద్కర్ అని కొనిఆడారు. మండలంలోని పెద్దాపురంలో మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు కాకి

పోసియ్య అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబే ద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ భారత రాజ్యాం గ నిర్మాతగా, న్యాయ శాస్త్ర నిపుణుడు గా,ఆర్థిక వేత్తగా,సంఘ సంస్కర్తగా,తొలి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు అన్నారు. నేటి విద్యార్థులు అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పే రెంట్స్ కమిటీ చైర్మన్ వరిగేటి గోవిందరాజు, ఉపా ధ్యాయులు సలపల రాజశేఖర్, జగతా శ్రీని వాస్, సిఆర్పి కొయ్యనాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గంపేట : అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను జగ్గంపేటలో శుక్రవారం నిర్వహిం చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబే ద్కర్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా అధ్వర్యం లో నిర్వహించి, స్థానిక హైస్కూల్ వద్ద ఉన్న అంబే ద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరుటూరి వీర్రా జు, వరుపుల సూరిబాబు, పొట్రు వీర్రాజు, గడ్డం వెంకన్న, గుర్రం మహాలక్ష్మి, అబ్బిరెడ్డి వీరబాబు, గిడియాల పెద్దకాపు, గాది కృష్ణ, పాల్గొన్నారు.

పెరవలి : శుక్రవారం పెరవలి సెంటర్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 68వ వర్ధంతి సందర్భంగా బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దూర దృష్టి కలిగిన నాయకుడు అని, ఈదేశంలో అన్ని వర్గాలకు హక్కులు ప్రసాదించిన వ్యక్తి అని, ఆయన మన మధ్య లేకపోయినా ఆయన రాసిన రాజ్యాం గం ఈ దేశాన్ని గత 75 సంవత్సరాలనుండి కాపాడుకుంటున్నదని ఆయన సేవలను బీఎస్పీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుమ్మాపు. చిత్రసేను, చల్లాబత్తుల. సత్యనారాయణ, బద్దా. జాన్, గొల్ల. ధనరాజు, కప్పల. ఇశ్రాయిల్, గుడపాటి. వెంకటేశ్వర్లు, ఎద్దు. బుజ్జి, మోర్త. చింత రాజు, పుట్ల. అబ్బులు, తాడేపల్లి. సుందర రావు, గుమ్మాపు. వాసు, చదలవాడ. రాంబాబు, ప్రత్తి. పండు చిగురుపాటి రాఘవులు పాల్గొన్నారు.

తాళ్లరేవు : తాళ్లరేవు మండలంలో అంబేద్కర్ భవన్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండలంలోని పలువురు దళిత సంఘాల నాయకులు, పలువురు కూటమి నాయకులు 68వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని

విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా కొనియా డారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయ కుడు జక్కల ప్రసాద్, దున్న సుబ్రహ్మణ్యం, దడాల బుజ్జిబాబు, దడాల జగదీశ్వరరావు కూటమి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మోపూరి వెంకటేశ్వరరావు, ఉంగరాల వెంక టేశ్వరరావు, అత్తిలి బాబురావు, పలువురు సంఘ నాయ కులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్తిపాడు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వైసిపి నేత ముదునూరి మురళి రాజు అన్నారు. మండలంలోని ధర్మ వరం వైసిపి పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పరిష్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక గ్రామంలో వైసీపీ కార్యకర్త జువ్వల శేఖర్ అనారోగ్యం గురి కావడంతో శేఖర్ కుటుం బాన్ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశా రు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, నానీపల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు, మాగాపు శివ, పోగనాటి వెంకటే శ్వరరావు, కుప్పిన శ్రీను, గోనగానీ గోపి, జువ్వల దొర బాబు, దడాల నాగభూషణం, రాపా రాజేష్ పాల్గొన్నారు.

కొవ్వూరు : దేశంలో అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడంలో భారత రాజ్యాంగాన్ని అను సరిస్తూ యువత ముందుకు సాగాలని సంకల్పంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మిం చారని సిఐటియు నాయకులు ఎం సుందర్ బాబు తెలి పారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెం టర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని జరిపారు . ఈ సంద ర్భంగా సుందర్‌బాబు మాట్లాడుతూ బడుగు బలహీన

వర్గాలతో పాటు ఉన్నత వర్గాలను సమానతను కల్పించింది భారత రాజ్యాంగం అని. రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు ప్రజలందరికీ అందాలంటే ప్రభుత్వం పటిష్టంగా ఉండాలని ప్రభుత్వ సంస్థలన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, నేడు ప్రభుత్వాలు మారుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తు న్నా యని, ఆరోపించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చుబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పుల్లారావు, దళిత సంఘాల నాయకులు బంగా రయ్య, ఆటో కార్మికులు జట్టు కార్మికులు పాల్గొన్నారు

నిడదవోలు : దేశ సేవ కోసం అహర్నిశలు శ్ర మించి, భారత రాజ్యాంగాన్ని నిర్మించిన ఆదర్శనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. కెవిపిఎస్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ జీవి తం ప్రతీఒక్కరికి ఆదర్శ ప్రాయమని కొనియాడారు.

LITTLE ROSE COLLEGE OF EDUCATION
Venkatayapalem, Draksharamam-533262.
Ramachandrapuram Mandal, Dr. B.R. Ambedkar Konaseema Dist.
Admission Notification for
B.Ed. Spot & Management 2024-2025
Eligibility : Any Bachelor's Degree with 50% marks for OC and 40% marks for BC, SC and ST in aggregate with or without EDCET-2024.
Total Intake : 50+5 (EWS)
CAT A Vacancy Seats : 26+5 (EWS)
CAT B Vacancy Seats : 12
Registration Fees : 200 Rs.
College Status : Non Minority
Applications are invited and attend along with originals on or before **13-12-2024**
Contact : **94414 81111**
94937 47420
Date : **07-12-2024** President & Correspondent

SRI KSHANA MUKTESWARA COLLEGE OF EDUCATION
MUKTESWARAM, 533211. INAVILLI (M),
DR. B.R. Ambedkar Konaseema Dist.
Admission Notification for
B.Ed. Spot and Management 2024-25
Eligibility : Any Bachelor's Degree with 50% Marks for OC and 40% Marks for BC, SC and ST in aggregate, with or without EDCET-2024.
Total intake : **50 + 5 (EWS).**
CAT A vacancy seats : 13 + 5 (EWS)
CAT B vacancy seats : 12
Registration fee : 200/-
College Status : Non-Minority.
Applications are invited and attend along with originals on **13-12-2024.**
Contact : 9849199215
Date : 07-12-2024 Secretary & Correspondent

G.B.R COLLEGE OF EDUCATION,
ANAPARTHI, 533342. E.G. DIST.
Admission Notification for
B.Ed. Spot and Management 2024-2025
Eligibility : Any Bachelor's Degree with 50% Marks for OC and 40% Marks for BC, SC and ST in aggregate, with or without EDCET- 2024.
Total intake : **50 + 5 (EWS).**
CAT A vacancy seats : 14 + 4 (EWS)
CAT B vacancy seats : 12
Registration fee : 200/-
College Status : Non-Minority.
Applications are invited and attend along with originals on or before **13-12-2024.**
Contact : 9491518474 **T. Adireddy (Kondababu)**
Date : 07-12-2024 Secretary & Correspondent

నోటీసు
మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, కానూరు, విజయవాడలో
F.A. No. 323 / 2024
(ఈస్ట్ గోదావరి జిల్లా వినియోగదారుల ఫోరమ్ కాకినాడ వారి ఫైలు CC.No.18/2023)
బిట్వీన్:
మెస్సర్స్ ప్యూర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఆథరైజ్డ్ సిగ్నేటరీ, మొహ్మద్ అబ్దుల్ యూసఫ్‌గారు ...అప్పిలెంట్
మరియు
మేడవరపు నరసింహమూర్తి వగైరా. ...రెస్పాండెంట్స్
టు,
ఆర్-2:సత్యదేవ ఈ స్కూటర్స్ రిప్ బై ఇట్స్ ప్రొప్రైటర్, డోర్.నెం. 6-232, అచ్చెంపేట జంక్షన్, కాకినాడ-533005.
పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టువారి ద్వారా, నోటీసు పంపిననూ మీకు ముట్టనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయ వలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది. **07-01-2025**కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥ **10-30**ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీయుత కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది. **07-01-2025.**
జి. శ్రీనివాస్, అప్పిలెంట్ తరపు న్యాయవాది
కొత్తపేట, గుంటూరు-1. సెల్: 9849275973

నేడే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

– విజయవంతంచేయాలని
కలెక్టర్ ప్రశాంతి పిలుపు

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : జిల్లాలో డిసెంబర్ 7న జరగనున్న 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో విద్యార్థుల తల్లి తం డ్రులు, ఉపాధ్యాయులు ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపు ఇచ్చారు. పేరెంట్– టీచర్స్ ఈ సమావేశాల్లో పాల్గొని విజ యవంతం చేయాలని సందేశం అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ పేరెంట్స్ కమిటి సమావేశాలలో తల్లి తండ్రులు భాగస్వామ్యం అవ్వడం ద్వారా విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమా ణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అం దించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించు కోడానికి 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమా వేశం' సరైన వేదికన్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్య మైన విద్యా అందించేందుకు విద్యా ప్రమాణాల స్థాయి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయని, వాటి ల్లో ఈసమా వేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి సూచనలు ఎంతో దోహదపడతాయ న్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 988 ప్రాథ మిక, ఉన్నత, రెసిడెన్షియల్, గిరిజన ప్రభుత్వ పాఠశా లలు ఉన్నాయని, వాటన్నింటిలోనూ ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ప్రారం భమవుతాయన్నారు. ముందుగా విద్యార్థుల తల్లి తండ్రులను, పూర్వ విద్యార్థులను, పాఠశాల నిర్వ హణ కమిటీ సభ్యులను, తదితరులను సమావేశా నికి స్వాగతం పలుకుతారన్నారు. అనం తరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై తల్లితండ్రులతో చర్చించడం, విద్యా ప్రగతికి తీసుకోవలసిన చర్య లపై ఉపాధ్యాయులతో చర్చిండం జరుగుతుం దన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చిస్తారన్నారు. , సైబర్ నేరాలపై అవగాహన, పూర్వ విద్యార్థుల విజయగాథలు, అతిథుల ప్రసంగాలు, ఆహ్వానితు లచే అభిప్రాయసేకరణ ఉంటాయన్నారు.

అనంతరం అందరూ డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజనంలో సహపంక్తి భోజనం చేస్తార న్నారు. 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావే శం'నకు సంబంధించి విద్యార్థులే స్వయంగా ఆహ్వాన పత్రి కలు తయారు చేసి తల్లితండ్రులకు అంద జేస్తున్నా రన్నారు. సమావేశానికి సంబంధించిన ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేస్తారని, పాఠశాలలోని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు పంపిణీ చేస్తారన్నారు.

విద్యార్థులకు సంపూర్ణ విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపట్టడంతో పాఠశాలల అభివృద్ధికి తల్లితండ్రుల సలహాలు స్వీకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహణలో ఎటువంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్యాక్‌డ్రాప్‌లు మాత్రమే వినియోగించాలన్నారు.

మంత్రి పేరుతో దందాలు

విశాలాంధ్ర– చాట్రాయి : రాజకీయ చరిత్రలోనే ఎన్నడూలేని విధం గా మంత్రి పేరుతో దందాలు చేస్తూ ప్రతి నెల లక్షలాది రుపాయలు వసూలు చేస్తూ ఒవ్యక్తి కొత్త సంస్కృతి సాంప్రదాయాలకు శ్రీకారం చుట్టినట్టు తెలి సింది. బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం, దాడులు చేయించడం ఓ పని గా పెట్టుకున్నారని పెద్ద ఎత్తున వదంతులు వినవస్తున్నాయి. స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈనాటి వరకు మండల వ్యవస్థ ఏర్పడిన 38 సంవ త్సరాల కాలంలో ఎన్నడూలేని విధంగా రేషన్ బియ్యం కొని అమ్ముకునే దళా రుల వద్ద నుంచి ప్రతినెల సుమారు రూ.6లక్షల వరకు వసూళ్లు చేసుకుంటూ మిమ్మల్ని ఎవరూ పట్టుకోరు మంత్రికి నేను ఎంత చెప్తే అంత, చాట్రాయి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు నాచెప్పు చేతలలోనే ఉన్నారు. మీరిచ్చే డబ్బులు నేను మంత్రికి పంపించాలి మీరు ఎవరికీ భయ పడకుండా నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చు అని భరోసా ఇస్తున్నట్టు తెలి సింది. ఇటీవల మంకొల్లు గ్రామానికి చెందిన బియ్యం వ్యాపారి పై అధికా రులకు సమాచారం అందిస్తున్నారనే ఆరోపణతో రాత్రి వేళ ప్రణాళిక బద్ధంగా ఇంట్లో నుంచి బయటికి రప్పించి దాడికి పాల్పడ్డారని వదంతులు వచ్చాయి . ఒకరిపై బలంగా దాడి చేస్తే భయపడి అటువైపు ఎవరూ కన్నెత్తి చూడకుండా ఉండాలని ఉద్దేశంతోనే వ్యూహాత్మకంగా దాడులు చేయించినట్లు పలువురు అంటున్నారు. చాట్రాయి మండలంలో 18 గ్రామపంచాయితీల పరిధిలో 17669 తెల్ల రేషన్ కార్డులు ఉండగా2662.25 క్వింటాళ్ళ బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుండగా ముగ్గురు దళారులు ఆధ్వర్యంలో అత్యధిక భాగం బియ్యా న్ని కేజీ పది రూపాయలు చొప్పున కొనుగోలు చేసి సుమారు 20 రూపాయల వరకు ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ నెల మామూళ్ళు ముట్ట చెప్పటం మొదలుపెట్టిన దళారులు బియ్యం కొనేవారికి రేటు తగ్గించినట్లు విశ్వసనీయ సమాచారం. మంత్రి గారికి ప్రతీనెల డబ్బులు పంపిస్తున్నాం మీ దగ్గర ఎక్కువ ధరకు మేము కొనలేము అందువల్లే రేటు తగ్గించామని చెప్పడం గమనార్హం. ప్రభుత్వాలు మారితే పరిపాలన తీరు మారుతుందని ఆశపడిన ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని దళారులు రాజ్యమేలుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పోలీసుశాఖకు వెన్నుముకగా హోంగార్డుల సేవలు

ఏలూరులో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర ప్రతినిధి– ఏలూరు : పోలీస్ శాఖకు హోంగార్డుల సేవలు వెన్నుముకలా నిలుస్తున్నా యని ఏలూరు రేంజ్ ఐజి జీవిజి. అశోక్‌కుమార్ చెప్పారు. 62వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏలూరులోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఐజీ అశోక్‌కుమార్, ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ లు హాజరు కాగా, ఏలూరు హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ఆర్ఐ పవన్ కుమార్ పుష్ప గుచ్చాలు అందించి ఆహ్వానం పలికారు. ఏలూరు జిల్లా హోంగార్డ్స్ గౌరవ వందనం సమర్పించి కవాతును ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐజి అశోక్, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ 1963వ సంవత్సరం డిసెం బరు 6వ తేదీన మన రాష్ట్రంలో హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రారంభించామ న్నారు. అప్పటి నుండి హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ ప్రజలకు విశేష సేవలు అం దిస్తూ నేడు హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ పోలీసు శాఖకు వెన్నెముకవలే నిలచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తుందని కొనియాడారు. విధి నిర్వహణలో హోంగార్డ్ మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు హోంగార్డుగా ఉద్యోగం ఇవ్వడంతో పాటు ప్రభుత్వం వారు ఎక్స్– గ్రేషియా క్రింద సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షలు చెల్లిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్.ఎస్. శేఖర్, ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ లు మల్లేశ్వర రావు, బి.అది ప్రసాద్, డిటిసి డిఎస్పి సి హెచ్.వి.ప్రసాద్ రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, హోంగార్డ్ యూనిట్ ఆర్ఎస్ఐ భాస్కం రావు, ఐటి కోర్ ఇన్చార్జ్ నరేంద్ర, ఆర్ఎస్ఐలు ఏఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ మహిళా సిబ్బంది హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

అంబానీ క్విజ్‌లో సీవీ రామన్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర – అమలాపురం : రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో సర్ సివిరామన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. తొమ్మిదో తరగతి చదువుతున్న షేక్ మైమున, పి జోష్మంత్ చెరో సైకిల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు పాం శాలలో ఇచ్చిన చక్కటి శిక్షణ వల్ల ఇది సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రవణం వేణు గోపాలరావు, ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ కే పెద్దిరాజు, హెచ్ఎం శ్రీనివాసరాజా, సోషల్ టీచర్ పి వెంకటరమణ అభినందించారు.

ఏఐటీయూసీ, ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర – కాకినాడ : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం మెయిన్ రోడ్ లోని అంబేద్కర్ విగ్ర హానికి ఏఐటియుసి, ప్రజా నాట్యమం డలి ఆధ్వర్యంలో వేమవరపు రాంబాబు, రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో రాంబాబు, రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావులలో ఒకరిని, ఆయన నాయకత్వంలో భారత రాజ్యాంగం నిర్మాణం అయిందని, అంబేద్కర్ ఈ దేశంలో కులము లేని సమ సమాజం నిర్మాణం కావాలని, సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు లేని భారత దేశం కావాలని ఆయన జీవితం అంతా పోరాటాలు జరిపారు, ప్రజానాట్యమండలి కార్యదర్శి ఎం ప్రమానందం అంబేద్కర్ పోరాటాన్ని ఒక పాటలో పాడి వినిపించారు, 8 12 2024 తేదీన రామచంద్రపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవ రణలో సంఘం శరణం గచ్చామి అనే అంబేద్కర్ జీవిత చరిత్ర సంబంధించి నాటకం ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు వేస్తున్నారు కనుక ప్రజా సం ఘాల వారు, అంబేద్కర్ అభిమానులు అందరూ కూడా నాటకాన్ని చూసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పి రాము, బి సత్యనారాయణ, ఏ మాచవ రావు, సి అనిల్, ఎం సుజాత, నిమ్మకాయ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – కాకినాడ : రెవెన్యూ సదస్సుల నేపద్యంలో కాకినాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయములో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లుతో ఆర్ డిఓ, ఎస్ మల్లిబాబు. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లా డుతూ గతములో నిర్వహించిన రిసర్వేలో వచ్చిన పిర్యాదులు, వినతులపై ప్రస్తుత రెవెన్యూ సదస్సులలో చర్యలు తీసుకోవాలని, దీనిద్వారా రెవెన్యూ యం త్రాంగం ప్రజలు వద్దకు వెళ్లి భూసమస్యలు పరిష్కరించటం ప్రభుత్వ ఉద్దేశ మని దీనికి సంబంధించి గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్, సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వే యరు, అటవి, దేవాదాయ శాఖ అధికారులు కూడా పాల్గొంటారని, వచ్చిన పిర్యా దులు ఆర్‌టిజిఎస్ గ్రీవెన్సు పోర్టల్‌లో నమోదుచేసి 22ఏ జాబితాలు అందు బాటులో ఉంచాలని, భూ కొలతలలో తేడాలు, సర్వే నెంబర్‌లలో మార్పులు, వారసత్వ పేర్లు నమోదు తదితర రెవెన్యూ అంశాల గురించి విన తులు స్వీక రించాలన్నారు. ఈ సమావేశములో తహశీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి, డిప్యూటీ తహశీల్దార్లు ఆర్ కల్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ తహశీల్దార్లు సురేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భవాని మండల సర్వేయర్ రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదల గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర –భీమవరం : పేదల గృహ నిర్మాణాల లక్ష్యాన్ని డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ పేదల ఇళ్ల నిర్మాణాలపై జిల్లాలోని అన్ని మండలాల హౌసింగ్ డిఈలు, ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 3,159 నిర్మాణాల లక్ష్యంలో 1,737 మాత్రమే పూర్తి అయ్యాయని, ఇంకా పూర్తి చేయవలసిన 1,422 ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా లక్ష్యం, సాధనపై సమీక్షించి లక్ష్యసాధనలో వెనకబడిన మండలాల అధికారులను గట్టిగా మందలించారు. హౌసింగ్ డిఇలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు నిరంతరం క్షేత్ర స్థాయిలో ఉండి లబ్ధిదారులను ప్రోత్సహించి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వివిధ పనుల నిమిత్తం ఉదయమే బయటకు వెళ్లే మహిళల లబ్ధిదారులు ఉంటారని, వారు బయటకు వెళ్లే సమయానికి కంటే ముందెగానే వెళ్లి వారికి అవగాహన కల్పించడంతో పాటు, నిర్మాణాలకు సహకారం అందించాలని సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాలలో అక్రమ కట్టడాల కూల్చివేతకు కోర్టు ఆదేశాలు

కూల్చివేత ఆపాలంటూ గడువు కోరిన మల్లాడి

విశాలాంధ్ర – యానాం : యానాం బైపాస్ రోడ్‌లో వేగేస్న భాస్కర రాజు కాంప్లెక్స్‌లో ఉన్న వ్యాపారస్తులకు వ్యాపారాలు మూసి వేయాలని నోటీసులు ఇచ్చి సీజ్ చేయడానికి వచ్చిన యానాం మునిసిపల్ కమిషనర్, అదేవిధంగా ఫ్రాన్స్ తిప్ప బీచ్ ప్రాంగణాల్లోని ఇళ్లకు నోటీసులు జారీ చేశారు. ఈ విష యంపై పుదుచ్చేరి పబ్లిక్ ప్రాసెక్యూటర్‌తో మాట్లాడి గడువు ఇంకా ఉండగా ఎలా సీజ్ చేస్తారని అడిగి, సీజ్ నిలుపువేయించారు. దీనికి సంబంధించి ఆయా ప్రాంతాలలో సుమారు 1300 కుటుంబాలు ఉన్నాయని వరద ప్రభా విత ప్రాంతాలకు గురికాకుండా రక్షణ గోడ నిర్మాణం విషయమై పెండింగ్ పనులు పూర్తి అవుతున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం తగదని తక్ష ణమే పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని కలిసి గడువుకు సంబం ధించిన వివరాలను బాధితులతో పుదుచ్చేరి వెళ్లి కలవనున్నామని, వారు ఇచ్చిన టైం లోపు కోర్టు వారికి రక్షణ గోడకు సంబంధించి పెండింగ్ వివరాలు ఇవ్వ లేని ఎడల కోర్టు ఉత్తర్వులు ప్రకారం వారు చేసేపనికి అడ్డుపడ్డామని వివరించారు.